క్లుప్తంగా

చంద్రయ్యపేటలో రక్తదానం



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న యువకులు

కె.కోటపాడు: యువకులు చదువుతోపాటు రక్త దాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావడం హర్షణీయమని ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సూపర్‌వైజర్ ఆనంద్ తెలిపారు. చంద్రయ్య పేటకు చెందిన యువకులు ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన 54 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. రక్తదాత లను గ్రామస్తులు అభినందించారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

మాకవరపాలెం: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎస్‌వో సునీత గురువారం తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు

కె.కోటపాడు: వేసవిలో సామాజిక బాధ్యతతో వి.సంతపాలెంకు చెందిన సత్యసాయి భజన మండలి సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆ సంస్థల జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు తెలిపారు. వి.సంతపాలెంలో మజ్జిగ చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని సర్పంచ్ లెక్కల దేవీలత, మాజీ సర్పంచ్ వేచలపు సింహాద్రప్పడు(చలం) తెలిపారు. జిల్లా సత్యసాయి సేవా సమన్వయకర్త కశిరెడ్డి అప్పలనాయుడు, కె.కోటపాడు సమితి కన్వీనర్ బండారు నారాయణపాత్రుడు, గుర్రన్నాచారి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి మండపానికి విరాళం



ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న పైలా ప్రసాదరావు

మాడుగుల రూరల్: వి.వి.అగ్రహారంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో మండప నిర్మాణానికి టీడీపీ నాయకుడు పైలా ప్రసాదరావు గురువారం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ అభ్యర్థన మేరకు ఈ మొత్తాన్ని అందజేశారని కమిటీ అధ్యక్షుడు దొండా వరహాలుదొర(కుమార్) తెలిపారు. మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, పాచిల రమణ, పాచిల నాగేశ్, సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, ఆదట్రాపు సత్తిబాబు, తలారి రామన్నదొర, సుంకర లక్ష్మీరావు, దొండ వీరబాబు పాల్గొన్నారు.

చురుగ్గా కెనాల్‌లో నాచు తొలగింపు



కొరువాడ కాలువలో నాచు, మొక్కలను తొలగిస్తున్న లస్కర్లు

కె.కోటపాడు: రైవాడ కెనాల్ మార్గంలో నాచు, మొక్కలను తొలగించే పనులను జీవీఎంసీ లస్కర్లు చురుగ్గా చేస్తున్నారు. కొరువాడ–ఉగ్గినవలస కెనాల్ మార్గంలో గురువారం ఈ పనులు చేపట్టారు. ఈ రెండు గ్రామాల మధ్య కెనాల్ మార్గంలో నాచు, మొక్కలు పెద్ద ఎత్తున పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. దాంతో రోజూ జీవీఎంసీకి వెళ్లాల్సిన 50 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా వీటిని తొలగిస్తున్నట్టు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

కల్యాణం.. కమనీయం



రావికమతం: దొండపూడి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

- గ్రామాల్లో సీతారాముల పెళ్లి సంబరాలు
- కనులారా వీక్షించి తరించిన భక్తజనం
- వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

గ్రామగ్రామాన శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆకాశమంత పందిరి.. భూదేవంత మండపం... వేద పండితుల మంత్రోచ్ఛరణలు.. భక్తజన సందోహం మధ్య రాములోరి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో జగన్మాత సీతమ్మ మెడలో శ్రీరామచంద్రుడు మాంగల్య ధారణ చేశారు. ఈ మహోత్సవానికి హాజరై కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య అర్చకులు సాంప్రదాయ బద్ధంగా కల్యాణ క్రతువును వైభవంగా జరిపించారు.



చోడవరం: అన్నవరం రామాలయం వద్ద కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బుచ్చెయ్యపేట: కొమళ్లపూడిలో సీతారాములపై తలంబ్రాలు పోస్తున్న భక్తులు

దేవరాపల్లి: రాష్ట్ర ప్రజలందరికీ సీతారాముల అనుగ్రహం కలిగి సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆకాంక్షించారు. ఈ మేరకు స్వగ్రామం తారువలో గురువారం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధనలో పాల్గొని గ్రామస్తులతో సహపంక్తి భోజనం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ ఇక్కడ సీతారాముల వారిని దర్శించుకున్నారు. దేవరాపల్లిలో అన్నసమారాధనను ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, భాస్కరరావు దంపతులు ప్రారంభించారు. మామిడిపల్లిలో జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ కర్రి సూరినాయుడు, బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, కలిగొట్లలో సర్పంచ్ గొర్రుపోటు సుధారాణి, పార్థసారథి దంపతులు, ఏ. కొత్తపల్లిలో సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

చోడవరం: శ్రీరామనవమి సందర్భంగా చోడవరం, అన్నవరం, అంబేరుపురం రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని పట్టువస్త్రాలు, తలంబ్రాలు స్వామివారికి సమర్పించారు. పెళ్లివిందులో పాల్గొన్నారు. శీమునాపల్లిలో సర్పంచ్ కురుకూటి భోగేష్ దంపతులు, గంధవరంలో పల్లా నర్సింగరావు, వెంకన్నపాలెం సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ మొల్లి సోమునాయుడు దంపతులు, గోవాడలో ఏడువాక సత్యారావు, లక్కవరం శీరంరెడ్డి వెంకటరమణ, మైచర్లపాలెంలో సర్పంచ్ బూరె మాణిక్యం, ఖండిపల్లిలో సర్పంచ్ శానాపతి రాజశేఖర్, గజపతినగరంలో మళ్ల శ్రీనువాసరావు, బెన్నవోలులో మూడెడ్ల శంకరరావు, గాంధీగ్రామంలో గాడి అప్పారావు, దుడ్డుపాలెంలో కూర్మదాసు మాలిబాబు, దామునాపల్లిలో బలిరెడ్డి నాగేష్, గౌరీపట్నంలో కోన చంద్రరావు, రామజోగిపాలెంలో పోతల ప్రసాద్ దంపతులు స్వామివారికి కల్యాణం జరిపించారు. అన్నవరంలో తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

సీతారాములు అందరికీ ఆదర్శం: ప్రభుత్వ విప్

రోలుగుంట: కొంతలం పంచాయతీ శివారు పాపంపేటలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సీతారాములు అందరికీ ఆదర్శమన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఈ వేడుక నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. నాయకులు సబ్బవరపు నానిబాబు, కైచర్ల కన్నబాబు, శానాపతి సత్తిబాబు పాల్గొన్నారు. భద్రాది మాదిరిగానే ఏకశిలపై వెలసిన రోలుగుంట పాత రామ మందిరంలో అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, సీతారామచార్యులు శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీశ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మడ్డు తాతబాబు, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

నర్సీపట్నం: పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో రామాలయాలు భక్తులతో సందడిగా మారాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపాలిటీ వెలమవీధి రామాలయంలో డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. అన్ని రామాలయాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

మాడుగుల/రూరల్: దేవదాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పురాతన పార్థసారథి స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. కె.జె.పురంలో నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవంలో కాళ్ల నాగేశ్వరరావు, వేగి రాము, దొడ్డి శివాజీ దంపతులు పాల్గొన్నారు. ఎం. కోటపాడు, వంటర్లపాలెం, ముకుందపురం, వి.వి.అగ్రహారం, తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు.

కె.కోటపాడు: స్థానిక రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ పాల్గొని సీతారాములకు పూజలు చేశారు. సీతారామ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చిరికివానిపాలెంలో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వి.సంతపాలెంలో లెక్కల దేవీలత, రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ పైల పైడితల్లమ్మ, గుల్లేపల్లిలో సర్పంచ్ బండారు దేముళ్లు, ఆర్లిలో మాజీ సర్పంచ్ బోశం కృష్ణారావు దంపతులు కల్యాణాన్ని జరిపారు.

మాకవరపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు రామాలయాలకు చేరుకుని సీతారాములను దర్శించుకున్నారు. ఉత్సవ విగ్రహాలను అన్ని వీధుల్లోనూ ఊరేగించారు. అనంతరం నిర్వహించిన రాములవారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. మధ్యాహ్నం అన్నసమారాధనలు ఏర్పాటు చేయడంతో వేలాదిగా భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

బుచ్చెయ్యపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాత్రికి పలు గ్రామాల్లో ప్రత్యేక భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు దొండా లలిత, గొంపా చినబాబు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.

నాతవరం: మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో రామాలయాల్లో సీతారాములు కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం తలంబ్రాలు, పానకం భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రావికమతం: మండలంలోని అన్ని గ్రామాల్లో కల్యాణ మహోత్సవంతోపాటు సీతారాముల కథను పండితులు వినిపించారు. దొండపూడి, రావికమతం, కొత్తకోట, మర్రివలస, కన్నంపేట, టి.అర్జాపురం, మరుపాక, కవగుంట, తోటకూరపాలెం, గుడ్డిప, నాగన్నపాలెం తదితర గ్రామాల్లో అక్కడి ఉత్సవ కమిటీలు అన్నసమారాధనలు ఏర్పాటు చేశాయి.

గొలుగొండ: మండలంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. గొలుగొండ, నర్సింగబిల్లి, ఏఎల్‌పురం, చిన్నయ్యపాలెం, చీడిగుమ్మల, ఏటిగైరంపేట, లింగంపేట తదితర గ్రామాల్లో కల్యాణ మహోత్సవంతోపాటు అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. ఆయా కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



దేవరాపల్లి: తారువలో సీతారాములను దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



దేవరాపల్లి అన్నసమారాధనలో వడ్డన చేస్తున్న మాజీ ఎంపీపీ భాస్కరరావు



మాడుగుల పార్థసారథి ఆలయంలో సీతారాములు కల్యాణంలో పాల్గొన్న భక్తులు



రావికమతం: కవగుంట గ్రామంలో లవకుశల వేషధారణలో చిన్నారులు



నాతవరం: వెన్నలపాలెంలో కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



కె.కోటపాడు: చిరికివానిపాలెంలో సీతారాముల కల్యాణంలో భక్తులు



రోలుగుంట: సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



నర్సీపట్నం: పట్టువస్త్రాలు సమర్పిస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



గొలుగొండ: సీతారామల విగ్రహాల ఊరేగింపు



మాడుగుల రూరల్: కె.జె.పురంలో సీతారాముల వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



మాకవరపాలెం: స్వామివారి దర్శనం కోసం భక్తుల బారులు



చోడవరం: గోవాడ రామాలయంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



బుచ్చెయ్యపేట: సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

జగనన్న కాలనీకి తీరనున్న రోడ్డు సమస్య

రూ. 25 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణం

నాతవరం: ఎట్టకేలకు జగనన్న కాలనీకి రూ.25 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మిస్తున్నారు. శృంగవరం గ్రామానికి సమీపంలో ప్రభుత్వం జగనన్న కాలనీ లేఅవుట్లు ఏర్పాటు చేసింది. పేదలకు స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసింది. ఇక్కడకు వెళ్లడానికి సరైన రోడ్డు సదుపాయం లేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను సర్పంచ్ ఉలబాల శ్రీను ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కి తీసుకెళ్లారు. పంచాయతీ తీర్మానం చేసి కలెక్టరుకు స్పందనలో అందజేశారు. దాంతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరయ్యాయి. పంచాయతీ శాఖ జేఈ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ నిధులతో కల్వర్టు పనులతోపాటు రోడ్డు నిర్మిస్తున్నారు. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు సకాలంలో పూర్తి చేస్తే జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతమవుతాయని తెలిపారు.



శృంగవరంలో జగనన్న కాలనీకి వేస్తున్న అప్రోచ్ రోడ్డు

1, 2 తేదీల్లో వడ్డాదిలో క్రికెట్ ఎంపిక పోటీలు

మాడుగుల రూరల్: సీనియర్ రెడ్‌హార్డ్ టెన్నిస్ బాల్ రాష్ట్ర స్థాయి ఆహ్వాన క్రికెట్ పోటీలకు వచ్చే నెల 1, 2 తేదీల్లో వడ్డాది హైస్కూలు గ్రౌండులో క్రీడాకారులను ఎంపిక చేస్తామని నిర్వాహకుడు జగడాల నారాయణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ స్థాయి టోర్నమెంట్‌కు జరిగే ఈ ఎంపికలకు ఉదయం 10 గంటల లోపు హాజరు కావాలని కోరారు. ఎంపికైన వారు వచ్చే నెల 8, 9, 10 తేదీల్లో ఒంగోలులో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ప్రశంసాపత్రాలు అందజేస్తారన్నారు. పూర్తి వివరాలకు 8499889067, 7075149950 సంప్రదించాలని సూచించారు.

రూ. 12.90 కోట్ల ఉపాధి పనులకు సామాజిక తనిఖీ

దేవరాపల్లి: మండలంలో 2021 ఏప్రిల్ ఒకటి నుంచి 2022 మార్చి 31వ తేదీ వరకు రూ. 12.90 కోట్లతో చేపట్టిన 554 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపడుతున్నట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్ఆర్పీ) ఎం. నాగరాజు తెలిపారు. ఈ మేరకు సామాజిక తనిఖీలో భాగంగా కలిగొట్లలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 12.90 కోట్లతో పంచాయతీరాజ్, ఉపాధి హామీ, సర్వశిక్ష అభియాన్ పథకాలకు సంబంధించి పనులు చేపట్టారన్నారు. వీటిలో రూ. 8.90 కోట్లు వేతన రూపంలోను, రూ. 3.95 కోట్లు మెటీరియల్‌తో చేపట్టిన పనులు ఉన్నాయన్నారు. వీటితోపాటు మండలంలోని 9,657 సామాజిక పింఛన్లకు సంబంధించి సామాజిక తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ నెల 29వ తేదీ నుంచి పది మంది వీఎస్ఏలు, 9 మంది డీఆర్పీలతో కూడిన బృందం పది రోజుల్లో పూర్తి చేస్తుందన్నారు. డీఆర్పీ వి. సువర్ణరాజు, టెక్నికల్ అసిస్టెంట్ డి. ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ జి. లక్ష్మి పాల్గొన్నారు.



కలిగొట్లలో సామాజిక తనిఖీ చేస్తున్న ఎస్ఆర్పీ నాగరాజు, తదితరులు

రామాలయానికి ఇత్తడి భజనిక వితరణ



ఆలయానికి భజనికను అందిస్తున్న గోవిందరావు



బంగారు నేత్రాలు బహూకరిస్తున్న శరగడం కుటుంబీకులు

రావికమతం: శ్రీరామనవమి సందర్భంగా దాసరయ్యపాలెం రామాలయానికి మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ రావి గోవిందరావు రూ.50 వేల విలువ చేసే ఇత్తడి భజనికను గురువారం వితరణగా అందించారు. నూతనంగా నిర్మించిన ఇక్కడ ఆలయంలో భజనిక లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో దీన్ని సొంత నిధులతో సమకూర్చారు.

బంగారు నేత్రాల వితరణ

మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్‌లోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవార్లు ఆలివేలుమంగ, పద్మావతిలకు గ్రామానికి చెందిన దాతలు శరగడం శ్రీనివాసరావు, సుధీర్ దంపతులు బంగారు నేత్రాలను సమర్పించారు. స్వామివారికి నూతన వస్త్రాలను ఆలయ కమిటీ వ్యవస్థాపక ధర్మకర్త రాపేట రామకొండలరావు అందజేశారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, సభ్యులు రాపేట బాబూరావు, ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు పాల్గొన్నారు.

నలుగురిపై కేసు

సబ్బవరం: మండలంలోని అయ్యన్నపాలెం శివార్లలో గురువారం సాయంత్రం కోడిపందేలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రంగనాథం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు నిర్వహించిన దాడుల్లో వీరి నుంచి 5 కోడి పుంజులతో పాటు రూ.1,020 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

అనకాపల్లి టౌన్ : అక్రమంగా మద్యం తరలిస్తున్న అమరపల్లి నూక అప్పారావును అదుపులోకి తీసుకున్నట్టు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ గురువారం తెలిపారు. అప్పారావు నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేసున్నామన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'పై ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులు, మండల, సచివాలయ కన్వీనర్లకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దిశానిర్దేశం చేశారు. గురువారం రావికమతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై ఇప్పటి వరకూ ఎన్నెన్ని పథకాలు అందాయి, ఇంకా ఏమేమి కావాలి, తదితర వివరాలు తెలుసుకోవాలన్నారు. వీటితోపాటు గత టీడీపీ హయాంలోనూ మన ప్రభుత్వంలోనూ ఎంతెంత మేలు కలిగిందనే విషయాలను వివరించాలని సూచించారు. దీనిపై ప్రతి ఒక్కరూ అత్యంత శ్రద్ధ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ముమ్మరంగా స్టోన్ ప్లాంటేషన్

ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: రెవెన్యూ డివిజన్ పరిధిలోని రీసర్వే పూర్తయిన అన్ని మండలాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టామని ఆర్డీవో హెచ్.వి.జయరాం తెలిపారు. మండలంలోని దుగ్గా, వి.వి.పట్నం గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను తహసీల్దార్ అన్నాజీరావుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నర్సీపట్నం, మాకవరపాలెం, మాడుగుల మండలాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నామన్నారు. ఈ మూడు మండలాల్లోని ప్రభుత్వ, జిరాయితీ రాళ్లను సరిహద్దుల్లో వేస్తున్నామన్నారు. స్టోన్ ప్లాంటేషన్‌ను త్వరగా పూర్తిగా చేయాలని ఆయా తహసీల్దార్లకు సూచించామన్నారు.



స్టోన్ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం, తహసీల్దార్ అన్నాజీరావు

త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ



త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ నరసింగరావు

అనకాపల్లిటౌన్ : త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను రూరల్ ఎస్ఐ నరసింగరావు, అగ్నిమాపక అధికారి లక్ష్మయ్యలు గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత సభ్యులు పాల్గొన్నారు.